ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 14.08.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రేపు ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగే 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ జాతీయ జెండా ఆవిష్కరిస్తారు.
2. హైదరాబాద్ కోకాపేట్ లోని కాగ్నిజెంట్ సాఫ్ట్ వేర్ కంపెనీ నూతన ప్రాంగణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం శంకుస్థాపన చేశారు.
3. ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసుల దశాబ్దాల సాగునీటి కలను సాకారం చేసే సీతారామ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ప్రారంభోత్సవం చేస్తారు.
4. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే 50 వేల కోట్ల రూపాయల మేర అప్పు చేసిందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు.

--------

**PM I DAY**

రేపు కొత్త ఢిల్లీలోని ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రారంభిస్తారు. ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. వికసిత భారత్@2047 అనే ఇతివృత్తంలో ఈ సంవత్సరం స్వాతంత్ర్య వేడుకలు జరుగుతాయి. 2047 కల్లా దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా పరివర్తన చేసే భారత ప్రభుత్వ కృషికి ఈ వేడుకలు ఒక వేదికగా ఉపయోగపడతాయని  రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. స్వాతంత్ర్య వేడుకల్లో ప్రజా భాగస్వామ్యాన్ని పెంచే లక్ష్యంతో ఎర్రకోట వద్ద జరిగే వేడుకలకు

దాదాపు 6 వేల మంది ప్రత్యేక అతిధులను ఆహ్వానించారు. వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో విశిష్ట సేవలందించినవారు హాజరవుతున్నారు. ప్యారిస్ ఒలింపిక్స్ లో పాల్గొన్న భారత క్రీడా బృందం కూడా ఈ వేడుకలో పాల్గొంటుంది.

**NSD**

## I DAY TG

హైదరాబాద్ గోల్కొండలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ చరిత్రాత్మక కోట వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరిస్తారు. ముఖ్యమంత్రి హోదాలో త్రివర్ణ పతాకం ఎగురవేయడం రేవంత్ రెడ్డికి ఇది మొదటిసారి. కాగా రేపటి స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కన్నుల పండుగగా జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణా వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ వైవిధ్యభరితమైన సంప్రదాయ కళారూపాలను ప్రదర్శిస్తారు.

**SDP**

## COGNIZANT

హైదరాబాద్ కోకాపేట్ లో కాగ్నిజెంట్ సాఫ్ట్ వేర్ కంపెనీ నూతన ప్రాంగణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంగణంలో 15 వేలకు పైగా కొత్త ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అమెరికా పర్యటనలో న్యూజెర్సీలోని కాగ్నిజెంట్ కంపెనీతో కుదుర్చుకున్న ఒక అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ – తన అమెరికా పర్యటన వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి 31 వేల 500 కోట్ల రూపాయల పెట్టుబడులు రానున్నాయని చెప్పారు. అనేక సంస్థల సిఇఓలు, పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి కనబరిచారని చెప్పారు. అవగాహనా ఒప్పందాలకు సంబంధించి తదుపరి చర్యల కోసం త్వరలో ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

**SDP**

**CM**

విదేశీ పర్యటన ముగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం ఈ ఉదయం హైదరాబాద్ చేరుకుంది. అమెరికా, దక్షిణ కొరియాల్లో 10రోజుల పాటు జరిపిన తమ పర్యటన విజయవంతమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణాను స్టేట్ ఆఫ్ ది ఫ్యూచర్ అంటే భవిష్యత్తు రాష్ట్రంగా ఆయన అభివర్ణించారు. తమ పర్యటన కాలంలో చెప్పుకోదగిన రీతిలో వ్యూహాత్మక పెట్టుబడులు లభించాయని అన్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి బృందానికి పార్టీ నాయకులు, అధికారులు స్వాగతం పలికారు.

**PTC / HYD**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:
ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసుల దశాబ్దాల సాగునీటి కలన కలను సాకారం చేసే సీతారామ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రేపు ప్రారంభోత్సవం చేయనున్నారు. ములకలపల్లి మండలం పూసుగూడెంలో సీతారామ ప్రాజెక్టు పైలాన్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. రెండో రెండో పంప్ హౌస్ మోటార్ ను స్విచ్ ఆన్ చేసి సీతారామ ప్రాజెక్టును జాతికి అంకితం చేయనున్నారు. అనంతరం గోదావరి జలాలకు ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం వైరాలో జరిగే బహిరంగ సభలో రైతు భరోసా మూడవ విడతలో భాగంగా లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు రుణమాఫీ నిధులను రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. ఒక్కరోజే రెండు ముఖ్యమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో రేపటి ముఖ్యమంత్రి పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

PTC

**GALLANTRY**

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా అగ్నిమాపక, హోంగార్డులు, పౌరరక్షణ, నేర సంస్కరణల సేవలకు చెందిన ఒక వెయ్యి 37 మందికి ధైర్యసాహసాలు కనబరిచినందుకు

రాష్ట్రపతి ఇచ్చే పతకాలను, సర్వీస్ పతకాలను ప్రకటించారు. తెలంగాణకు చెందిన హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్య తాను చూపించిన ధైర్యసాహసాలకు గానూ రాష్ట్రపతి పతకానికి ఎంపికయ్యారు. విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించినవారికి రాష్ట్రపతి అవార్డ్ లభిస్తుంది. ఇద్దరు పేరు మోసిన దొంగలను పట్టుకునే సమయంలో దొంగలు తన ఛాతీపై అనేకసార్లు పొడిచినప్పటికీ లెక్క చేయకుండా యాదయ్య వారిని పోలీసులకు అప్పగించారు. అనంతరం పదిహేడు రోజులు ఆస్పత్రిలో ఉన్నారు. తెలంగాణ ప్రత్యేక పోలీసు బెటాలియన్ ఏడీజీ సంజయ్ కుమార్ జైన్, డీసీపీ కటకం మురళీధర్ కూడా రాష్ట్రపతి పతకానికి ఎంపికయ్యారు. ఈ పతకాలకు ఎంపికైన ఏడుగురు అధికారుల్లో ఖమ్మం పోలీసు కమీషనర్ సునీల్ దత్ కు గ్యాలంటరీ పతకం లభించగా, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతితో పాటు ఆరుగురికి సేవా పతకాలు లభించాయి.

**NSD**

**BRS**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే 50వేల కోట్ల రూపాయలు అప్పు చేసిందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు ఆరోపించారు. 2023లో రాష్ట్రం 5 వేల 900 కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ తో ఉండగా, ఇప్పుడు 8 నెలల్లోనే 50 వేల కోట్ల రూపాయల అప్పు చేసిందని విమర్శించారు.

**PN**

**KTR**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలు, పట్టణాల్లో పరిపాలన క్షీణిస్తోందని తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో పరిపాలన కుప్పకూలగా , పట్టణాల్లో తీవ్రమైన పాలనా అస్థిరత్వం కొనసాగుతోందని అన్నారు. దోమల బెడద వంటి మౌలిక సమస్యల నివారణకు కూడా నిధులు లేవని ఆరోపించారు. దీంతో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్నాయని చెప్పారు.

**PN**

LIC

దేశ విభజన భయానక ఘటనల జ్ఞాపక దినం సందర్భంగా హైదరాబాద్‌లోని LIC జోనల్ కార్యాలయంలో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎగ్జిబిషన్‌ను జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ సింఘాల్ ప్రారంభించారు. దేశ విభజన సమయంలో భారతీయులకు ఎదురైన భయంకరమైన అనుభవాలను ఈ ప్రదర్శనలో ప్రదర్శించారు. దాదాపు 13 మిలియన్ల మంది ప్రజలు ఒక వైపు నుండి మరొక వైపుకు వలస వెళ్ళగా ఆ సమయంలో విభజన శరణార్థులకు దయనీయమైన సంక్షోభాలు కలిగాయి. దేశవిభజన సందర్భంగా పెద్ద సంఖ్యలో కుటుంబాలు నిరాశ్రయులయ్యాయని, చాలా మంది ప్రాణాలు కోల్పోయారని పునీత్ కుమార్ వివరించారు.

**HAR GHAR TIRANGA**

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. దేశ సమైక్యతా, సమగ్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. హైదరాబాద్ లో ఈరోజు సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద పెద్ద సంఖ్యలో జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దేశభక్తి స్ఫూర్తిని కొనసాగించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కిషన్ రెడ్డి అన్నారు.

**PN**

**ACB**

రాష్ట్రంలో 10 ప్రభుత్వ హాస్టళ్ళలో అవినీతినిరోధకశాఖ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అనేక అక్రమాలను వెలికితీసింది. హైదరాబాద్ జిల్లా జాంబాగ్ లోని ఎస్సీ బాలుర హాస్టల్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని మేడిపల్లి బీసీ బాలుర హాస్టల్, నల్గొండ జిల్లాలోని తిప్పర్తిలో ఎస్సీ బాలికల హాస్టల్, కోయిలకుంట్లలో బీసీ బాలుర హాస్టళ్ళలో ఈ దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఆహారం నాణ్యత, పరిమాణం, పారిశుద్ధ్య స్థితిగతులు, విద్యార్థుల హాజరు పట్టిక, హాస్టళ్ళ నిర్వహణ మొదలైన అంశాలపై ఏసీబీ బృందాలు తనిఖీలు జరిపాయి. అక్రమాలకు

పాల్పడుతున్న అధికారులపై తగిన చర్యలు తీసుకునేందుకు, హాస్టళ్ళ స్థితిగతులను మెరుగుపరిచేందుకు అవినీతి నిరోధకశాఖ ఒక నివేదిక రూపంలో ప్రభుత్వానికి సమర్పిస్తుంది.

**PN**

**WEATHER**

రాష్ట్రంలో వచ్చే 24 గంటల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. తెలంగాణలో నైరుతి రుతుపవనాలు బలహీనంగా వున్నాయి. గత 24 గంటల్లో ఒకటి, రెండుచోట్ల వర్షం పడింది.

**PN**

నిర్మల్ జిల్లా

ఇథనాల్ ఫ్యాక్టరీ వలన ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఈ ఫ్యాక్టరీని నిలిపివేయాలని కోరుతూ ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు దిలవార్ పూర్, గుండం పెల్లి గ్రామస్థులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇథనాల్ ఫ్యాక్టరీ వలన ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఎటువంటి పనులనైనా ప్రోత్సహించబోమని స్పష్టం చేశారు.

- పిటిసి, నిర్మల్ జిల్లా

**ఆసిఫాబాద్ జిల్లా**

పెండింగ్ జీతాలతో పాటు తమ సమస్యలు పరిష్కరించాలని ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు గత 21 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న నేపథ్యంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సిడిఎంఏ సిపి గౌతమ్ తో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. ఒకవేళ సమస్య పరిష్కరించకుంటే మున్సిపల్ కార్మికులకు మద్దతుగా నిరాహార దీక్షలో తాము కూడా పాల్గొంటామని హెచ్చరించారు.

- పిటిసి, అసిఫాబాద్

హైదరాబాద్

దేశ యువతలో జాతీయ సమైక్యతను పెంపొందించాలని... స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రలను వారికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ బర్కత్ పురా చౌరస్తా లో నిర్వహించిన జెండా తీరంగ్ ర్యాలీలో విద్యార్థులతో కలిసి ఆర్ కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.... చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు , ప్రత్యేక బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

- పిటిసి, హైదరాబాద్



**SEETHAKKA:** Panchayat Raj and Women and Child Welfare Minister Anasuya alias Seethakka assured that the State government fully support the doctors who are on protest. She visited Gandhi Hospital in Secunderabad today to console a patient receiving treatment there. During her visit, Seethakka expressed solidarity with the doctors at Gandhi Hospital protesting against the rape and murder of a PG medical student in Kolkata. Seethakka condemned the horrific incident, stating that it is everyone's responsibility to protect women. She assured that Congress government will take all necessary steps to address such issues and is committed to combating drug menace too. PTC/HYD

**KTR:** Expressing deep concern over the deteriorating governance in villages and towns since the Congress government came to power, BRS Working President K T Rama Rao today lamented that the administration in villages collapsed, while towns are suffering from severe mismanagement. In a statement, Taraka Rama rao noted that lack of funds for even basic needs like mosquito menace control leading